# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :444 (కాంప్లిమెంటరీ కాపీ) శుక్రవారం23 ఆగస్ట్ 2024 పేజీలు : 12

Digital Edition


# స్పోర్ట్స్ లోగో ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్




తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన రాష్ట్ర స్పోర్ట్స్ లోగో ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ భేటీ అయ్యారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎంను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడిని అందించే కొత్త వంగడాలపై పరిశోధనలు చేయాలని ఈ సందర్భంగా జాక్వెలిన్ కు సీఎం సూచించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలన్నారు. ఇక్రిశాట్ ను సందర్శించాలని సీఎం ను జాక్వెలిన్ కోరగా తప్పక సందర్శిస్తానని రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# వ్యవసాయ రంగం అభివృద్ధికి ఇక్రిశాట్ సహకారం

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలను ముమ్మరం చేయాలని ప్రతిష్టాత్మక ఇక్రిశాట్ సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా పరిశోధనలు సాగాలన్నారు. అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి, కొత్త వంగడాలపై పరిశోధనలు తదితర సమాలోచనల నేపథ్యంలో ఇక్రిశాట్ సంస్థను సందర్శించాల్సిందిగా డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. అందుకు అంగీకరించిన సీఎం త్వరలోనే ఇక్రిశాట్ క్యాంపస్ ను సందర్శిస్తానని తెలిపారు. భేటీలో పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. 1972లో హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడిన ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్) కొత్త వంగడాల పరిశోధనల్లో ప్రపంచానికే మార్గదర్శక సంస్థగా కొనసాగుతోంది. ఇక్రిశాట్ కొలువైన తెలంగాణలోనూ ఆ సంస్థ సేవలను విస్తృతం చేయడం ద్వారా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి సాయం

ప్రజా గొంతుక డెస్క్

అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, గాయపడిన వారికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ఇక్కడ నిబంధనల మేరకు ఎస్వోపీ అనుసరించలేదని తెలుస్తోంది. పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపట్టాలి. రెడ్ కేటగిరిలోని పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్వోపీని పాటించాలి. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నాం. పరిశ్రమలో ఏం జరిగింది.. లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక వచ్చాక ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టం.. శిక్షిస్తాం. బాధిత కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తున్నాం. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం"అని చంద్రబాబు తెలిపారు.



# రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం



ప్రజా గొంతుక డెస్క్



రేషన్ కార్డుదారులందరికీ తెలంగాణ వ్యాప్తంగా జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడం ప్రాధాన్యతను వివరించారు. అవసరమైన చోట సబ్సిడీ ధరలకు గోధుమలను సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.అలాగే పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లకు హెచ్చరించారు రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. అయితే పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విదిస్తామని అని ఆయన హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పార్టీ జెండాను ఆవిష్కరించిన స్టార్ హీరో విజయ్

ప్రజా గొంతుక డెస్క్



తమిళనాడుకు చెందిన స్టార్ హీరో విజయ్ తన పార్టీ తమిళగ వెట్రి కజగం(టీవీకే) జెండా, గుర్తును ఆవిష్కరించారు. ఆయన ఇటీవీల టీవీకే పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో ఎరుపు, పసుపు రంగుల్లో మధ్యలో సూర్యకిరణాలు, దానికి ఇరువైపులా రెండు ఏనుగులతో ఉన్న పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు. దీంతోపాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా టీవీకే పార్టీ చీఫ్ విజయ్ మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తించుకుంటామన్నారు. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షను తొలగిస్తామని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ సమాన హక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులు, మద్దతుదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా విజయ్ అడుగులు వేస్తున్నట్లుగా చెప్పిన విజయ్ త్వరలో తిరుచ్చిలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

# వెనిగండ్ల సహకార సొసైటీలో అక్రమాలు..సీపీఎం

ప్రజా గొంతుక న్యూస్// నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని వెనిగండ్ల సహకార సొసైటీ నిర్వహణలో అన్ని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, సిబ్బంది ఇస్తాను రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేశ్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిగండ్ల సొసైటీలో రైతుల నుండి అడ్డగోలుగా వడ్డీ వసూలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో 8 నెలలకు గాను 9 నెలల వడ్డీ వసూలు చేస్తూ,అడ్డగోలుగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని వారన్నారు. సొసైటీ నిర్వహణ సక్రమంగా లేదని,సీఈఓ ఎవరో తెలుసుకోలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని, ఫైళ్లపై సీఈఓ సంతకాలు ఇద్దరు చేస్తూ సొసైటీ నిర్వాహన గాలికి వదిలేసి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అమాయక పేద రైతుల ను మోసం చేయడానికి సొంత ఎజెండాతో పని చేస్తున్నారని వారన్నారు. రుణాల మంజూరులో రుణాలు పెంచిస్తామని చేతివాటం ప్రదర్శిస్తూ, అక్రమాలకు సిబ్బంది పాల్పడుతున్నారని వారన్నారు. వాటాదనం పేరుతో రైతుల నుండి వసూలు చేస్తున్నారని, దొంగ ఖాతాలు సృష్టించి, ఒక రైతు కు రెండు ఖాతాలను తెరిచి, రైతుకు తెలియకుండానే డబ్బులు కాజేశారని అన్నారు.లోన్ తీసుకున్న వారికి రెండు రెట్లు అదనంగా అప్పు చూపిస్తున్నారని,ఇదేంటి అని రైతులు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ తప్పించుకుంటున్నారని, రైతులు రుణమాఫీతో సరిపెట్టుకుంటున్నారు కానీ తిరిగి చెల్లించే పరిస్థితి ఉన్నట్లయితే ఇంత అప్పులు తామే ప్పుడు తీసుకున్నామని లబోదిబో అనాల్సి వచ్చేదని,వెనిగండ్ల సొసైటీ మొత్తం అవినీతి అక్రమాలతో పేరుకుపోయిందని వారు తెలిపారు తప్పులు తడకగా రుణమాఫీ రైతుల లిస్టు ఉందని, రైతుల పూర్తి వివరాలను నమోదు చేయడంలో లోపం జరిగిందని, తండ్రుల పేర్లు ఇంటి పేర్లు,భర్తల పేర్లు తారుమారుగా లిస్టు చేసి పంపడంతో రుణమాఫీలబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారనివారన్నారు. వెనిగండ్ల సొసైటీలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండడం లేదని, ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని వారు అన్నారు రైతులు తిరిగి, తిరిగి తిట్టుకుంటూ పోతున్నారని,సొసైటీ నిర్వహణ సిబ్బందితో ఇష్టానుసారంగా నడుపుతున్నారని, వారికి ఎవరి వల్ల గాని ఇటువంటి భయం,బాధ్యతలు లేవని వారన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం బాధ్యత రైతం పట్ల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, అక్రమాలపై విచారణకు అధికారులను కోరుతామని వారు తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, 50% మంది రైతులకు మాత్రమే డబ్బు చేకూరిందని పూర్తిగా మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వెనిగండ్ల సొసైటీలో 620 మంది రైతులు లక్ష రుణాలు తీసుకున్నారని కేవలం 380 మంది రైతులకు మాత్రమే మాకు వర్తించిందని, లక్షన్నర తీసుకున్న రైతులు 100 మంది ఉన్నారని 60 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, వడ్డీతో కలిపి 2 2 లక్షలు రెండు ఉన్న రైతులు 20 మంది ఉన్నారని ఈ విధంగా చూస్తే 50% కూడా సొసైటీలో రైతులకు రుణమాఫీ చేయలేదని వారు అన్నారు. నిడమనూరు సొసైటీలో లక్ష తీసుకున్న రైతులు 1126 మంది ఉన్నారని, వీరిలో 496 మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందని, లక్షన్నర తీసుకున్న రైతులు 343 మంది ఉన్నారని 253 మంది మాత్రమే మాఫీ వర్తించిందని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా తప్పకుండా అరులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీని చేసి ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో లబ్ధిదారులతో ఆందోళనలో నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, వింజమూరు పుల్లయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం

(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గ ప్రతినిధి) //షేక్ షాకీర్// హాలియా//నల్లగొండ జిల్లా//




తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం ను బుదవారం మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా డాన్స్ మాస్టర్స్ సమావేశంలో తెలంగాణ స్పోర్ట్ జిల్లా అధ్యక్షుడు పాతన బోయిన శేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి డాన్స్ మాస్టర్ లందరూ ఐక్యమత్తంగా ఉండాలని జిల్లాల వారీగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఏ జిల్లా వారు,ఆ జిల్లాలోనే తమ డాన్స్ వృత్తిని కొనసాగించాలే తప్ప,వేరే జిల్లాల మాస్టర్లు ఇంకొక జిల్లాకు వెళ్లి డాన్స్ నేర్పడం సమంజసం కాదని వారు అన్నారు.త్వరలో జిల్లా కమిటీ సభ్యులు అందరికీ అసోసియేషన్ ద్వారా ఐడి కార్డులను అందజేస్తామని అసోసియన్ కాదని ఎవరైతే డాన్స్ మాస్టర్లు జిల్లాలో కొనసాగితే వారిపై అసోసియేషన్ తరపున చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఒక మాస్టర్ ఒక స్కూల్లో చేస్తున్నప్పుడు వేరే డాన్స్ మాస్టర్ వచ్చి నేను చేస్తాను అనడం తప్పు అని యాజమాన్యం ద్వారా తమ స్కూల్లో ఎవరు పనిచేస్తున్నారు తెలుసుకొని ఆ స్కూల్ మాస్టర్ నీ సంప్రదించిన తర్వాతనే డాన్స్ మాస్టర్లు వెళ్లాలని కోరారు.అసోసియేషన్ ద్వారా సభ్యత్వం లేని వారికి పని చేసే అర్హత లేదని,డాన్స్ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న డాన్స్ మాస్టర్ లకు తమ వంతు సహకారం ఉండాలని,పాఠశాల యాజమాన్యాన్ని కోరడమైనది.త్వరలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల జిల్లా అధ్యక్షులతో సంప్రదించి,పాఠశాల యజమానులకు తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ద్వారా లెటర్ ప్యాడ్ లను అందించి డాన్స్ మాస్టర్ల లిస్టులను అందజేస్తామని వారిని తమ పాఠశాలలో డాన్స్ మాస్టర్ గా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నలగొండ జిల్లా డాన్స్ మాస్టర్ అలుగుబెల్లి వెంకట్,రాము,పవన్,వీరు, బాబి మాస్టర్,రాహుల్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్

చెన్నూర్ లో ధర్నా నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా చెన్నూర్ గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర వర్కిని ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల తో ధర్నా నిర్ణయించినారు అనంతరం వారు మాట్లాడుతూ అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసం. ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినెట్ లో చెప్పింది 31 వేల కోట్లు, బడ్జెట్ లో చెప్పింది 26 వేల కోట్లు, మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు.కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు, లబ్ది చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే.అప్పుడు లక్షవరకు రుణమాఫీ చేస్తేనే 17వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షలమాఫీకి 18వేల కోట్లుమాత్రమేనా? ఈ ఒక్కమాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల నేరుగా రైతు ఖాతాల్లోకి వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారు. మళ్ళీ దీనికి అడ్డమైన షరతులు, ఆంక్షలు.రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్ లో పేర్లు లేవంటూ కుంటి సాకులతో రైతులను మోసం చేస్తున్నారు. అర్హులైన రైతుల్లో పావుశాతం మందికి కూడా మాఫీ కాలేదు..! 75 శాతం మందికి ఎగ్గొట్టి%శా% అరకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పు కోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అందోళలు, నిరసనలు మొదలు పెట్టారు. బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడు లేడ లక్షలాది మంది రైతులు ఆందోళనలో ఉంటే.. కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుంది. రైతు భరోసాను ఎగగొట్టి రైతు రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిలైపోయింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్న తిరగబడటానికి సిద్ధంగా ఉన్నాడు. రేపటి నుంచి కాంగ్రెసోళ్లు ఊళ్లల్లో తిరగలేని పరిస్థితి ఉంటది అందుకే లక్షలాది మంది రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రూ. 2 లక్షలు రుణమాఫీ అయ్యేదాక ఆగేది లేదు, కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం. నీ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం చెన్నూరు ఎమ్మార్వో కి నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి.లంక రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు. భద్రాది కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనల మేరకు.చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నందు మండల అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు పోలిన లంకరాజు మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని అదేవిధంగా ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు అని.అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి.అని వెంటనే అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు అని అన్నారు.ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.బడ్జెట్ లో కేటాయించిన రూ.26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచింది తీవ్రంగా మండిపడ్డారు.రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ కి మెమొండరం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో చర్ల మండల బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మహేశ్వర రైతు డిపో ఆధ్వర్యంలో టాటా ర్యాలీస్ వారి పురుగు మందుల అవగాహనా సదస్సు



మంగపేట // ప్రజా గొంతుక // ఆగస్టు (22): మంగపేట మండలం బాలన్న గూడెం గ్రామం లోని గ్రామపంచాయతీ వద్ద శ్రీ మహేశ్వర రైతు డిపో బోరనర్సాపూర్ వారి ఆధ్వర్యంలో టాటా ర్యాలీస్ పురుగు మందుల కంపెనీ వారిచే నిన్న రాత్రి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రస్తుత కాలంలో రైతుల%శీ%దరు మిర్చి నారు పోయడం జరుగుతుంది కాబట్టి దానికి కావాల్సిన పురుగు మందులు తెగుళ్ల మందులు మరియు పెరుగుదల మందుల గురించి వివరించడం జరిగింది అన్నారు.టాటా ర్యాలీస్ వారు ఉత్పదించిన నయ జింక్ వాడడం వలన మిర్చి నారు మడులలో వచ్చే జింక్ లోపని తగ్గించ వచ్చునని కుళ్ళు తెగుళ్ల నివారణకు టాటా బ్లాయిటాక్స్, టాటా తాకత్, సర్తక్, తింఫిట్ వంటి మందులు వాడుకోవాలని.అలాగే దిబ్బలపై నారు ని కొట్టె పురుగు నివారణకు గెట్ వే, టాకుమి సోనిక్ ఫ్లో, వంటి మందులను వాడడం వలన పురుగుని నీవరించా వచ్చునని చెప్పడం జరిగింది అన్నారు.ఈ సదస్సులో టాటా ర్యాలీస్ సేల్స్ ఆఫీసర్ పృథ్వి, కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ సల్లూరి రాజేందర్ రైతులు సానప సమ్మయ్య, వాసం ప్రభాకర్, మహేష్, జగన్, ధర్మయ్య, సత్యం, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్ పల్లి జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు యెల్లకొండ జయ కుమార్ గుప్తా కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ గుప్తా మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అన్నారు. చలనచిత్రంతో పాటుగా ప్రతి రంగంలో తనను అభిమానించే అభిమానుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతూనే ఉందని,ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది స్వయం శక్తి స్వయం ఉపాధితో రాణిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రేక్షకులకు ఆనందం పంచే చిత్రాలతో పాటుగా సందేశాత్మక చిత్రాల్లో నటించాలంటూ జయ కుమార్ తన ఆకాంక్షను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫాన్స్ కోహిర్ నాగరాజు యాదవ్,బాలగోని నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాచకొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



జనరల్ ఆసుపత్రి నందు రోగుల సహాయకులకు అల్పాహారం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, వాసవి క్లబ్ ఐపిసి కోఆర్డినేటర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి నందు రోగుల సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి డైరెక్టర్ మీలా వాసుదేవ్ మాట్లాడుతూ రాచకొండ శ్రీనివాస్ లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఏరియా ఆసుపత్రి నందు 365 రోజుల పాటు ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. మున్ముందు మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడిపూడి వెంకటేశ్వర రావు, మిర్యాల వెంకటేశ్వర్లు, బుద్ద శ్రీనివాస్ గుప్త, బెజగం ఫణి కుమార్, బజ్జూరి శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల దుశ్చర్యలను ఖండిస్తున్నాం.తడికల శివకుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్ట్ సిపిఐ ఎంఎల్ పార్టీ పని చేసిన దళిత యువతి బంటు రాధ 25 ను అతి కిరాతకంగా హత్య చేసి మళ్లీ తను ఉద్యమ ద్రోహి అని అందుకే చంపివేశామని నిస్సిగ్గుగా ప్రకటించుకోవడమేమిటని?పార్టీ కమాండర్ స్థాయి సేవలు అందించిన కృతజ్ఞత కూడా లేకుండా పోయిందా అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ పత్రికా ప్రకటన ద్వారా మావోయిస్ట్ లను ప్రశ్నించారు.ఉద్యమాల పట్ల అవగాహన లేని కౌమార దశలోనే రిక్రూట్ చేసుకొని అత్యంత పిన్నవయస్సులోనే అంతమొందించి గొప్పగా చెప్పుకోవడమేమిటని నిలదీశారు.సామాజిక సమానత్వం కోసం ఉద్యమమని గొప్పగా చెప్పుకొనే వారు మహిళను అందునా దళితురాలిని చంపి ఎవరికోసం ఉద్యమిస్తారని.ఉద్యమ సంస్థల్లోనే దళితులకు రక్షణ లేక పోతే మరెక్కడ లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.చర్ల మండలం లోని చెన్నాపురం గ్రామ శివారులో ఒక దళిత యువతి శవాన్ని దిక్కులేని విదంగా పడేసి వెల్లడం కలచివేసిందని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం అయితే దళితుల ఆక్రోశం చూడవలసి ఉంటుందని ఇకనైనా వారి కుటుంభానికి క్షమాపనలు చెప్పి దళితుల పై ఇలాంటి దాడులు ఆపివేయాలని అన్నారు.

# బి.ఆర్.యస్ రైతు ధర్నా లో పాల్గొన్న,నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



(ప్రజా గొంతుక న్యూస్) షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా//

నల్లగొండ జిల్లా:నల్లగొండ పట్టణంక్లాక్ టవర్ సెంటర్ నందు....బి.ఆర్.యస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతనబి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకుఅర్హులైన రైతులందరికీ రుణమాఫి వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ,బి.ఆర్.యస్ రైతు ధర్నా లో ముఖ్య అతిథిగా పాల్గొన్ననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఈ ధర్నాలో.మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మహిళ నాయకురాలు మాలె శరణ్య రెడ్డి,నల్లగొండ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్,రాష్ట్ర పార్టీ నాయకులు,మాజీ జడ్పీటిసి లు,మాజీ ఎంపీపీ లు,మాజీ సర్పంచులు,మరియు రైతులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోనీ కొత్తగూడెం,చొప్పాలా గ్రామపంచాయతీ పరిధిలో 19 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 4 సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,అలాగే తుమ్మలగూడెం అనంతారం, పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో 21 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం ప్రజా సమస్యలపై గ్రామపంచాయతీ పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకుంటూ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరి దీవెనలతో భారీ మెజార్టీతో గెలుపొందిన తర్వాత మన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో 40 లక్షల రూపాయలతో చేపట్టినటువంటి సిసి రోడ్లను అందరి సమక్షంలో ప్రారంభించుకోవడం,శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.అలాగే సమీక్ష సమావేశంలో ప్రజలతో ఎన్నికల సమయంలో చెప్పినటువంటి సమస్యలన్నీ గుర్తున్నాయని అలాగే ఇంకా సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎటువంటి సమస్యలైనా అన్నిటిని పరిష్కరించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి దక్కే విధంగా చేసే బాధ్యత నాది అన్నారు.ఈ కార్యక్రమంలోప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిదులు, నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గత కొన్ని ఏళ్లుగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో కళాశాల వద్ద నిరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కోశాధికారి జె.గణేష్ మాట్లాడుతూ.ఎన్నో ఏళ్లుగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్న పట్టించుకునే వారే కరువయ్యారని తరగతి గదుల్లో నేల కుంగి ఉండే సరికి విద్యార్థులు కూర్చోవడానికి అసౌకర్యంగా ఉందని లైట్లు, ఫ్యాన్లు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, మంచినీరు, మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆటస్థలమంతా గడ్డి,పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉందని కళాశాలకు ప్రహరీ లేక రాత్రివేళ ఆకతాయిలకు అడ్డాగా మారిందని విద్యార్థులు సైకిల్ పెట్టుకోవడానికి స్టాండ్ కూడా లేదని కళాశాల ఆవరణను ఒకపక్క ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయగా, మరోపక్క పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారని కళాశాల ఆవరణను తమ అవసరాలకు అభివృద్ధి పేరా వాడుకుంటున్న పాలకులు కళాశాల అభివృద్ధి చేయడం సమస్యలు పరిష్కరించడం ఎందుకు మరిచారని ప్రభుత్వాలు మారిన కళాశాల సమస్యలు పరిష్కరించడం లేదని తక్షణమే సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్.సాయి తేజ.సింధు.పల్లవి. చందు.నరసింహ.తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన ప్రభుత్వం.



మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్
వలిగొండ ఆగస్టు 22 ప్రజా గొంతుక ప్రతినిధి

రుణమాఫీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం. రైతులను మోసం చేసిందని వలిగొండ మాజీ జడ్పిటిసి బిఆర్ఎస్ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ అన్నారు. గురువారం బిఆర్ఎస్. పార్టీ చేపట్టిన .ఆందోళన కార్యక్రమంలో భాగంగా. ఆయన మాట్లాడుతూ..రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అమలు చేయాలని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజీ.రైతు కోఆర్డినేటర్. పడమటి మమత. గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి.. మహిళా అధ్యక్షురాలు. మద్దెల మంజుల.బొడ్డుపల్లి కృష్ణ.కీసర్ల సత్తిరెడ్డి వంగాల బిక్షపతి. పబ్బు నరసింహ గాజుల అంజయ్య సోషల్ మీడియా మండల ఇన్చార్జి.కూచి మల్ల సుధాకర్ .ఢిల్లీ మల్లారెడ్డి..గంగ దారి ఆశయ. పోలేపల్లి రమేష్ మండిపెల్లి వెంకన్న. కాశీ మల్ల శేఖర్ .తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించం.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంగిశెట్టి క్రిస్టఫర్
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 22 ప్రజా గొంతుక ప్రతినిధి.



బిఆర్ఎస్ పార్టీ .నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. అన్నారు. ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలంలో రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ .అమరుల కుటుంబాలను. ఉద్యమకారులను పట్టించుకోని. బిఆర్ఎస్ పార్టీ .నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. రైతులను అమరుల కుటుంబాలను. త్యాగాలు చేసిన ఉద్యమకారులను. గుర్తిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు అయ్యేది కాదు కదా .అని ఆయన అన్నారు... ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు

# తెలంగాణ జనసమితి (టీజేఎస్ )పార్టీ యువజన విభాగం ఖమ్మం జిల్లా కన్వీనర్ గా భట్టు రాజేందర్ నాయక్

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా యువజన విభాగం కన్వినర్ గా భట్టు రాజేందర్ నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర యువజన విభాగం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ భట్టు రాజేందర్ కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతు రాజేందర్ విద్యార్థి దశ నుండి తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసారని టీజేఎస్ పార్టీ లో విద్యార్థి నాయకుని గా కొనసాగుతు పార్టీ కి ఎన్నో సేవలు అందిచారన్నారు.వారి సేవలను గూర్తిస్తూ ఖమ్మం జిల్లా యువజన కన్వీనర్ గా నియమించామని అన్నారు.ఈ సందర్భంగా యూత్ కన్వీనర్ రాజేందర్ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి జిల్లా యువజన విభాగం కన్వినర్ గా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఫ్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరావు కి యువజన విభాగం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కి పార్టీ జిల్లా నాయకులకు ప్రత్యకంగా కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజేందర్ తెలిపారు.

# రుణమాఫీపై భగ్గుమన్న బిఆర్ఎస్



ఆంక్షలు లేని రుణమాఫీ కోసం ధర్నా
ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్

బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంక్షలు లేని రైతు రుణ మాఫీ కొసం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దర్నా రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఆందోళనలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజురాబాద్, జమ్మికుంట మునిసిపల్ చైర్మన్లు గందె రాధిక-శ్రీనివాస్, తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, హుజూరాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సంఘం ఐలయ్య ,పీఎ సీఎస్ అధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి, సోషల్ మీడియా వారియర్ గోడిశాల పావని గౌడ్, నియోజకవర్గంలోని ఎంపీపిలు, జెడ్ పీటిసిలు, సమన్వయ కమిటీ అధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు,డైరెక్టర్లు, కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,అన్ని సంఘాల అధ్యక్షులు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెబీ చైర్మన్ రాజీనామా చేయాలనీ డిమాండ్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

ఏఐసీసీ పిలుపు మేరకు అదానీ మెగా కుంభకోణం పై జాయింట్ పార్లమెంటరీ కమిషన్ వేసి విచారణ జరిపించి,దోషులను చట్టపరంగా శిక్షించి అదే విధంగా సెబి చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఈడి కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ, మంత్రులు,ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి .జ్యోత్స్న శివారెడ్డి, పున్నా రెడ్డి.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజవర్గం నుండి డివిజన్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత బలేపేతమే అంతిమ లక్ష్యం

బిజెవైయం తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:



బిజేపి పార్టీ సంస్థాగత బలేపేతమే అంతిమ లక్ష్యం అని బిజెవైయం తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ అన్నారు.గత 13 సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేస్తున్న దూసరి విజయ్ కుమార్ ని రాష్ట్ర పార్టీ గుర్తించి అంచలంచలుగా రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ గా బాధ్యతను బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ప్రెస్ మీట్ లో ప్రకటించడం జరిగింది.మండలం లోని మాణిక్యపురం గ్రామానికి చెందిన దూసరి విజయ్ కుమార్ తన స్వగ్రామంలో ప్రాథమిక విద్య అనంతరం పై చదువుల కోసం హైదరాబాదులో అరోరా ఇన్స్టిట్యూషన్స్ లో ఎంబీఏ పూర్తి పూర్తి చేశాడు.కాలేజీ జీవితం నుండి ఏబీవీపీలో చురుకుగా పాల్గొని,2012 లో బీజేవైఎం మండల అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు.అనంతరం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గా,జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు.ఈ ప్రయాణంలో ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసుకుంటూ,ఎన్నో ఉద్యమాలు నిర్వహించుకుంటూ ముందుకెళ్లిన వ్యక్తి దూసరి విజయ్ కుమార్.పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరచుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు జయప్రదంగా చేసేవారు.ప్రజల సమస్య తెలుసుకుంటూ వారి యొక్క సమస్యలను పరిష్కరించే వరకు తన వంతు కృషి చేసేవాడు.ఏ సమస్యను తన ముందు పెట్టిన దాన్ని పరిష్కరించే వరకు నిద్రపోయే వ్యక్తి కాదు.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న యువమోర్చా కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక మామూలు కార్యకర్తనైన నన్ను పార్టీ గుర్తించి రాష్ట్రంలో యువమోర్చా ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ గా బాధ్యత ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పడం జరిగింది,దీనికి సహకరించిన జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి కి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ కి,డాక్టర్ గుండె విజయరామారావు,అంజి రెడ్డి,సోమిడి వెంకటరెడ్డి,మాజీ యువమోర్చా అధ్యక్షులు మహిపాల్,ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,మండల అధ్యక్షులు ప్రజ్ఞాపూర్ ఆంజనేయులు,యువమోర్చ నాయకులు నవీన్ రెడ్డి కి,ఉపేందర్,బండ ఆంజనేయులు,చౌదరి పెల్లి సతీష్,బాలరాజు,రాజేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి.

కానిస్టేబుల్ మృతి తీరని లోటు:ఇన్స్పెక్టర్.
ప్రజా గొంతుక /రంగారెడ్డి బ్యూరో



(కడ్తాల్):విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్లో గురువారం చోటుచేసుకుంది.కడ్తాల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం,,పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కళ్యాణం మల్లయ్య(55),రాత్రి పూట సమయంలో విధులు నిర్వహిస్తూన్న క్రమంలో సుమారు ఒంటి గంట సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో స్థానిక ప్రయివేట్ అస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చనిపోయినట్టు డాక్టర్స్ నిర్ధారించారని ఇన్స్పెక్టర్ మీడియాకు తెలిపారు.కాగా మృతి చెందిన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు కూతుళ్ళు,ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు.కానిస్టేబుల్ మృతి తీరని లోటు:ఇన్స్పెక్టర్.కాగా,విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ మల్లయ్య మృతి పట్ల ఇన్స్పెక్షన్ తీవ్రంగా దిగ్భ్రాంతికి లోనయ్యానని అన్నారు.కానిస్టేబుల్ గా అటు ప్రజలకు,ఇటు స్టేషన్లో చేసిన సేవలు మరువలేనివని అన్నారు.కానిస్టేబుల్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూన్నట్లు తెలిపారు...

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 22/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రాథమిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను షుగర్ టెస్టింగ్ బిపి వంటి పరికరాలను పరిశీలించారు డెంగ్యూ కేసులు ఏమైనా నమోదు అయినాయా మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ 7 ను తనిఖీ చేశారు. మూత్రశాల లేకపోవడంతో త్వరగా నిర్మించాలని సూచించారు. పిల్లలు ఆడుకునే ఫ్రీ కిడ్స్ ను పరిశీలించారు పిల్లలతో అక్షరాలను పలికించారు కాసేపు ముచ్చటించారు. రిజిస్టర్ లను పరిశీలించారు. పిల్లల పెరుగుదలకు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. పిల్లల ఎత్తులను కొలిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక సబ్ సెంటర్లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన కిడ్స్, మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు ఫ్రీ కిడ్స్ పైన ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా పిల్లలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు ప్రతి నెల పిల్లలు ఎంత నేర్చుకుంటున్నారో అనే విషయాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. కోడిగుడ్ల కాంట్రాక్టర్ సరైన సమయంలో సరఫరా చేయడం లేదని అతనికి నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు చెప్పారు. డి ఎం హెచ్ ఓ లలితా దేవి, డి డబ్ల్యు ఓ రాజమణి, సిడిపిఓ స్వాతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ, ఎంపీడీవో ఫణీంద్ర, ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, మంజుల తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఇలాపురం కాంతానపల్లి ప్రజలు ఓడించాలి



డాక్టర్ జాడి రామరాజు నేత
ప్రజా గొంతుకన్యూస్ ప్రతినిధి: వెంకటాపురం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలకేంద్రంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ స్వాసంత్రం వచ్చి 78సంత్సరాలు పూర్తి కావస్తున్న ఏజెన్సీ ప్రాంత లలో జీవిస్తున్న ఆదివాసీ దళిత బహుజన వర్గాల నివచించే ఐలపురం మరియు కాంతనాపల్లి గ్రామాలలో ఇంత వరకు రోడ్లు లేకపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ మైదాన ప్రాంత నాయకులు ఎమ్మెల్యే మంత్రులు ప్రధాన కారణం కాబట్టే ఐలపురం కాంతానపల్లి ప్రజలు కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎన్నికల్లో ఓడించి తీరాలని అన్నారు అదేవిదంగా ఆదివాసీ బిడ్డగా ఆదివాసీ దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం లక్ష్యం గా నాడు పోరాటం చేసిన నాయకురాలు గా రెండు పర్యాయలు ఎమ్మెల్యేగా ఆదివాసీ వాసిల జీవన విధానం పైనా డాక్టర్ అఫ్ ఫిలిషఫీ చేసి డాక్టరెట్ పొంది ఉన్నంత విద్యావంతురాలుగా తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షమా శాఖమంత్రిగా ఆదివాసీ బిడ్డ గా ఆదివాసీ దళిత బహుజన వర్గాలు నివాచించే ఇలాపురం కాంతానపల్లి రోడ్లు పూర్తి చేసి రహనాసౌకర్యం కల్పించాలని అన్నారు అదే విదంగా ఇలాపురం కాంతానపల్లి రోడ్ల సౌకర్యం లేకపోవడం వలన అనేక ఐలపురం కాంతానపల్లి ప్రజలపక్షాన రోడ్లు అయ్యేంత వరకు ప్రజల పక్షాన పోరాడతామణి అన్నారు అదేవిదంగా కాంతానపల్లి ఇలాపురం ప్రజలు పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి మన ఆత్మగౌరవం ను మనం కాపాడుకోవాలి అంటే మనప్రంతా ప్రజల ఓట్లతో గెలుచి మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

# అదానీ దోపిడీ కుట్ర వెనుక మోడీ



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- అదానీ గ్రూప్ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని లేకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి హెచ్చరించారు.అదానీ అప్రజాస్వామికంగా దేశ సంపదను కొల్లగొడుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆ అవినీతికి పెద్దన్నగా వ్యవహరిస్తున్నారని, అదానీ రూ.లక్షల కోట్లు దోపిడీ కుట్ర వెనుక పీఎం మోడీ ఉన్నారని ఆరోపించారు. అదానీ గ్రూప్ పై హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం హైదరాబాద్ గన్ పార్క్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అదానీ, అంబానీ బంధాన్ని, ఆనాడే రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారని చెప్పారు. అదానీ అక్రమాల పై జేపీసి వేస్తే వచ్చే ఇబ్బంది ఏముందని ప్రశ్నించారు. ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలు జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాయని, అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే సీబీఐ, ఈడీతో దాడులు చేపిస్తున్నారని మన రాష్ట్రానికి చెందిన జీవీకే లాంటి సంస్థలను కూడా వేధించారని ఆరోపించారు.

# ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

ప్రజా గొంతుక ఆగస్టు 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు మెమోరండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 40 వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి,క్యాబినెట్లో 31 వేల కోట్లు నిర్ణయించి బడ్జెట్లో మాత్రం కేవలం 26 వేల కోట్లు మాత్రమే ప్రవేశపెట్టారు.ఆఖరుకు రుణమాఫీ 17వేల 900 కోట్లు తో 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేతులు దులుపుకున్నారు అని.మిగిలిన 25 లక్షల మంది రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ మండల తాహసిల్దార్ గారికి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శనగపాటి సీతారాములు,పుష్పాల చందర్ రావు,డాక్టర్ కొమరయ్య,కొండ్రు సుందర్ రావు,పురేటి నర్సింహారావు,పుష్పాల హనుమంతు,పొక్కిలి రాజు,భూక్యా ధర్మ,ఐతంరాజుల నాగేశ్వరావు,పుష్పాల సాయి,ఊరపెద్ది వెంకన్న,నర్సింహా,పత్తి బిక్షం,గుంట్రు కృష్ణ,తుర్రం శ్రీను,కుంజా రాంబాబు,గూడపాటి సురేష్,వేముల సతీష్,సున్నం రాజు,సవలం వీరభద్రం,బొర్రా సుధాకర్,నల్లబల్లి వెంకటేశ్వర్లు,పలగాని చెన్న,ప్రమోద్ కుమార్,బొర్రా రవి,మీడియం మహేష్ తంబళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దళిత మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

వలిగొండ ఆగస్టు 22 ప్రజా గొంతుక ప్రతినిధి కూచుమల్ల సుధాకర్
మాల మహానాడు జిల్లా నాయకులు.



తిరుమలగిరి పట్టణంలో చేపట్టిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసనలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలను సహించేది లేదని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా నాయకులు. కూచిమల్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని చేపట్టిన రైతు నిరసన దీక్షపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలు రాళ్లతో, కోడి గుడ్లతో దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని గురువారం విలేకరుల సమావేశంలో ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని గుర్తు చేశారు. మాజీ దళిత ఎమ్మెల్యే కాబట్టే ఇలాంటి దాడులకు పాల్పడ్డారని, మాజీ దళిత ఎమ్మెల్యే అంటే చులకనబావం ఎందుకని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలన? అని ఎద్దేవా చేశారు. ఇకనైనా దళితులపై దాడులు మానుకోవాలని హెచ్చరించారు..

# హర్యానాలో కాల్ జాతీయ కరాటే పోటీలలో విజయం సాధించిన కరాటే విద్యార్థులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 22

హర్యానాలో కాయ్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణకు బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని ని సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోటికారి కిషన్ జి ఈనెల 16 17 18 తేదీలలో హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో నిర్వహించిన కాయి జాతీయ కరాటే పోటీలలో 17 సంవత్సరాలు 68 కేజీలు కుమితి విభాగంలో మెట్టు హాసిని తెలంగాణకు బంగారు పతకం సాధించింది ఈ సందర్భంగా గురువారం రోజున మర్రివాడలోని కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య గారి ఇంటి వద్ద తెలంగాణకు బంగారు పతకం సాధించి పెట్టిన పెట్టు హాసినిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా కిషన్జీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిరోజు నిత్యం మహిళలపై జరుగుతున్న అత్యాచారం దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క విద్యార్థిని కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో జపాన్ సితోరియు కరాటే అకాడమీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య రాష్ట్ర రిఫరీ కమిషన్ కావేటిసమ్మయ్య పిటి లక్ష్మణ్ ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, కావేటిశివ గణేష్, విష్ణు, హర్షవర్ధన్, భవాని, సాత్విక్, ఎండి షరీఫ్ కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## షరతుల్లేని రుణమాఫీ వెంటనే అమలు చేయాలి



మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 22/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై రుణమాఫీ వెంటనే అమలు చేయాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలమైందని ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలని రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అదేవిధంగా ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా ప్రజలకు అందుబాటులో జరగలేదని గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు న్యాయం జరిగేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని తెలిపారు ధర్నాలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఎలిగేడు మండల కేంద్రంలో



బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మాజి ఎంపీపీ తానిపర్తి స్రవంతి లిమోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పేరిట చేసిన మోసంపై పెద్ద ఎత్తున్న రైతులతో పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎలాంటి ఆంక్షలు లేకుంట రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఆగస్టు15 లోగా చేస్తామని దేవుళ్ళ మీద ప్రమాణం చేసి, ఇప్పుడు కొంతమందికే చేసి ప్రజలను, దేవుళ్లను మోసం చేసి చరిత్ర కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కె దక్కుతుందని,స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు ఎలిగేడు మండలంలోని రైతులకు 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసి,ప్రజలందరిని బ్యాంకుల చుట్టూ తిప్పుతూ రైతులను కష్టపెడుతూన్నారని, ఎలిగేడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే రుణమాఫీ సంబరాలు నిర్వహించిన తీరు సంబరాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకా,రైతులకు వారికే తెలియాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసేంత వరకు పార్టీ తరుపున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తానిపర్తి శ్రవంతి మోహన్ రావు,మాజీ సర్పంచ్ కొండయ్య రాజా,నాయకులు బాపయ్య,పోచాలు,తిరుపతి రెడ్డిగ్రామ అధ్యక్షులు సత్యం,కనకయ్య,అనిల్,రాజేశం రవి,నాయకులు అనిల్,బసంపల్లి వినోద్,చంద్రయ్య,మల్లేషం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరకట్టపై జంగిల్ క్లియరెన్స్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం దుమ్ముగూడెం కరకట్టపై ముళ్ళ చెట్లను, పిచ్చి మొక్కలను ప్రొక్లైన్ సహాయంతో తొలగించారు. అదేవిధంగా కరకట్ట నెర్రలిచ్చిన నేపథ్యంలో వాటిని చదును చేసి, కరకట్ట పటిష్టతకు చర్యలు చేపట్టారు. డి ఈ మధుసూదన్ రావు, ఏ ఈ రాజ్ సుహాస్, పర్యవేక్షణలో పిటి ఎండి మస్తాన్ వలీ బేగ్ ఈ పనులను చేయించారు.

# ట్రపసా కుత్బుల్లాపూర్ నూతన కమిటీ నియామకం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక






తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సుమారు 50 పాఠశాలల కరస్పాండెంట్లు వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘాలు కొందరు వ్యక్తుల కోసమే పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల యాజమాన్యాల ప్రయోజనాల కంటే వ్యక్తుల ప్రయోజనాలే పరమావధిగా సంఘాలు పనిచేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇది ఏ ఒక్కరికి మంచిది కాదని ఈ పద్ధతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తి పూజలతో సంబంధం లేకుండా కేవలం పాఠశాలల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కలిసికట్టుగా ఉండేలా కొత్త సంఘాన్ని ముందుకు తీసుక పోదామని కరస్పాండెంట్లు సూచించారు. కొత్త సంఘం పాఠశాలల అభ్యున్నతి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఇందుకు తగిన మార్గదర్శకాలను రూపొందించుకుందామని తీర్మానం చేశారు. నూతన అధ్యక్షులు గా వినోద్ జాదవ్ తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫరడ్డబుల్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులుగా వినోద్ జాదవ్, చైర్మన్ గా కొల వెంకటేష్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దయాకర్, కోశాధికారిగా శ్రీశైలం లు ఎన్నికయ్యారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఆంజనేయులు, గిరి, నరసింహులు, నందా రెడ్డి, భూపాల్ రెడ్డి, స్వరూప్ రెడ్డి, సిహెచ్ నరసింహులు గౌడ్, ప్రవీణ్ రెడ్డి, గడ్డమీది బాలరాజు,సొంటి రెడ్డి పున్నారెడ్డి, నరేందర్, కృష్ణ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

దయాలసిస్ సేవలు ఉపయోగించుకో గలరు డాక్టర్.రాధా రుక్మిణి
ప్రజా గొంతుక ఆగస్టు 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




అశ్వరావుపేట నియోజకవర్గం లో అశ్వారావుపేట మండల ప్రభుత్వ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన దయాలసిస్ సేవలను కిడ్నీ వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్.రాధా రుక్మిణి కోరారు.ఎంతో ఖర్చుతో కూడిన దయాలసిస్ సేవలను ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అశ్వారావుపేట ఏరియా హాస్పిటల్ లో ఇప్పటికే చాలామంది కిడ్నీ సమస్యలు ఉన్నా రోగులు దయాలసిస్ చేపించుకుంటున్నారని,ఎన్నో వ్యయప్రయాసలు పడి నగరాలకు వెళ్లే పని లేకుండా పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత దయాలసిస్ సేవలు అందిస్తుందని ఆమె తెలిపారు.సమయంతో సంబంధం లేకుండా ఎప్పుడు వచ్చినా 24 గంటలు దయాలసిస్ సేవలు అందిస్తామని,రోజుకి మూడు షిఫ్టుల్లో దయాలసిస్ సిబ్బంది పనిచేస్తున్నారని ఆమె అన్నారు.ప్రైవేట్ దయాలసిస్ కేంద్రాలకు వెళ్లి జేబు గుల్ల చేసుకోకుండా అందరికీ అందుబాటులో పూర్తి ఉచితంగా అందిస్తున్న సేవలను కిడ్నీ రోగులు అందరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రిలోని ఉచిత దయాలసిస్ కేంద్రానికి అశ్వారావుపేట మండలంలోని కిడ్నీ రోగులే కాక దమ్మపేట మండలం నుండి కూడా అనేకమంది బాధితులు వస్తున్నారని,దయాలసిస్ సేవలు పొందుతున్నారని ఆమె అన్నారు.నియోజకవర్గంలోని మిగతా మండలాలైన ములకలపల్లి,అన్నపురెడ్డి పల్లి,చంద్రుగొండ మండలాల నుండి సైతం కిడ్నీ వ్యాధిగ్రస్తులు రావొచ్చని,ఎంతమంది వచ్చినా దయాలసిస్ సేవలు అందించేందుకు తాము,సిబ్బంది సిద్ధంగా ఉన్నామని డాక్టర్ రాధ రుక్మిణి అన్నారు.

# బి.సి న్యాయవాదుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విస్తృత ప్రచారం చేస్తున్న ఐ ఎల్ పి ఎ నాయకత్వం
బార్ అసోసియేషన్లలో పోస్టర్ ఆవిష్కరణ
సూర్యాపేట తుంగతుర్తి, తొర్రూరు, మహబూబాబాద్ కోర్టుల్లో ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బి.సి హక్కుల కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బి.సి న్యాయవాదులు పోరాడాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పొన్నం దేవారాజ్ గౌడ్, సాయిని నరేందర్, మాధవ కృష్ణ, బిక్షమయ్య, పూస మల్లేష్ లు పిలుపునిచ్చారు. బి.సి హక్కుల సాధన ఉద్యమంలో బి.సి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలనిబి.సి వారు పిలుపునిచ్చారు. గురువారం సూర్యపేట జిల్లా సూర్యాపేట, తుంగతుర్తి, హుజూరునగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మహబూబబాద్ కోర్టులలో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సూర్యపేట బార్ అసోసియేషన్ లో బార్ ప్రధానకార్యదర్శి డి మల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బి.సి ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బి.సి జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బి.సి లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వీగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన, చట్టసభల్లో బి.సి వాటా సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన – ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు – సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బి.సి ఓటర్ల బానిసత్వం – పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్, మాజీ అడ్వకేట్ జనరల్ బి ఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ యాదవ్, బి శంకర్, బార్ అసోసియేషన్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, హై కోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ లాంటి ప్రముఖులు ఈ సదస్సులో బి.సి ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన తుంగతుర్తి కోర్టులో మంగళవారం జరిగిన సమావేశంలో వారు సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. బి.సి సమాజానికున్న ప్రధాన సమస్యలైన కుల జనగణన, దామాషా ప్రకారం వాటా, మహిళా రిజర్వేషన్లలో బి.సి కోటా, చట్టసభల్లో వాటా, రాజకీయాల్లో వాటా అంశాలపై ప్రముఖులైన వకులాభరణం కృష్ణమోహవ్, ప్రొఫెసర్ సింహాద్రి, కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, పూనే సీనియర్ న్యాయవాది వాసంతి నల్వాడ, మధ్యప్రదేశ్ కు చెందిన వినాయక్ ప్రసాద్ షా లు ఈ సదస్సులో పాల్గొని విలువైన సందేశాన్ని అందిస్తారని తెలిపారు. ఒబిసి న్యాయవాదులను ఒబిసి సమాజానికి అనుసంధానం చేయడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని, బి.సి సమస్యల పట్ల బి.సి న్యాయవాదులకు అవగాహన పెంచడం వల్ల మెజార్టీ పీడిత సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. పాలకవర్గాలు ఉద్దేశపూర్వకంగా మెజార్టీ సమాజానికి అన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని, అత్యున్నత న్యాయ వ్యవస్థ కూడా బహుజన సమాజానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. బహుజన న్యాయవాదులు బహుజన సమాజం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబబాద్ జిల్లా తొర్రూరు కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. వేల ఏండ్లుగా ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషిస్తూ సమాజ మనుగడ కోసం ఎంతో కృషి చేస్తున్న బి.సి సమాజం నేడు అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతుందని, ప్రత్యేకించి కీలక రంగమైన జుడీషరీలో బి.సి లకు సముచిత వాటా దక్కడం లేదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధన కోసం జరిగే పోరాటంలో బి.సి న్యాయవాదులతో పాటు ఇతర రంగాల్లో ఎదిగిన బి.సి లు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సామాజికన్యాయ సమరంలో బహుజన న్యాయవాదులను భాగస్వాములను చేసి సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించడమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహబూబబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టులో సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మహబూబబాద్ బార్ అససియేషన్ న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, పుల్లూరి కిష్టయ్య, కె ఆనంద్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కారింగుల జయపాల్, గౌస్, మందుల శ్రీనివాస్, ఎస్ సునీత, జయకృష్ణ, మున్న, తొర్రూరు బార్ అసోసియేన్ అధ్యక్షులు కల్వల ప్రవీణ్ రాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సైదులు, ఏ జి పి బండపల్లి వెంకన్న, సీనియర్ న్యాయవాదులు వల్లపు మహేష్, ప్రేమ్ చందర్, రఘురాం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లాలు, శ్రీనివాస్, విజయ, పల్లవి, వెంకటేశ్వర్లు, తుంగతుర్తి బార్ అసోసియేషన్ కోశాధికారి బి ప్రతాప్, బార్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, న్యాయవాదులు కుంభం రణధీర్, వంగాల నాగరాజు, వేణురాజ్, సూర్యాపేట జిల్లా నాయవాదులు హస్సేన్, రేగటి శంకరయ్య, వి సత్యనారాయణ పిళ్ళై, కాకి రాంరెడ్డి, కొంపెల్లి లింగయ్య, కోక రంజిత్ కుమార్, బి అనిల్, ఎల్ సుభాషిణి, చందన, అశోక్, అనిల్ కుమార్, సుధాకర్, పరమేష్, బాగాల నరసింహ, బి వెంకట్ రత్నం, ఎ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దృష్టికి కుల్కచర్ల సిసి రోడ్డు సమస్య

మాజీ ఎంపీటీసీ ఆనందం



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఉన్న డబల్ రోడ్డు ఏర్పాటు విషయంలో గత కొన్ని రోజులుగా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం పైన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన నాలుగు,ఐదు రోజుల్లో పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కుల్కచర్ల మండల అభివృద్ధిపై తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.వారం రోజుల్లో కుల్కచర్ల ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేటు వరకు సిసి రోడ్డు పనులు పున:ప్రారంభమవుతాయని తెలియజేయడం జరిగింది.

# బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకొని రైతులు ఆగం కావద్దు

టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. కలెక్టర్ ఆఫీసుల్లో అధికారులు..."ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందరపడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం" అని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ స్పష్టం చేశారు.

# మానవజీవన,మనుగడకు చెట్లే మూలాధారం.



గట్టు మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా గట్టుమండలం,చాగదోన గ్రామంలో గురువారం జడ్.పి.హెచ్.ఎస్,హైస్కూల్లోమరియుప్రైమరీ స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన గట్టుమండలమాజీఎంపీపీ జె.విజయ్ కుమార్.ఈకార్యక్రమాన్నిఉద్దేశించి మాజీ ఎంపీపీ జె విజయ్,కుమార్,మాట్లాడుతూ,పచ్చని చెట్లు ప్రకృతికి మెట్లు మానవ జీవన మనుగడకు చెట్లు మూలధారణమని,చెట్ల వలనమంచివాతావరణం ఏర్పడి,సకాలంలో సంపూర్ణంగా వర్షాలు పడతాయని మాజీ ఎంపీపీఅన్నారు.కావున ప్రతి ఒక్కరూ చెట్లను పెంచే అలవాటు చేసుకోవాలనీ ఆయన అన్నారు.ఈ,కార్యక్రమంలోహెడ్మాస్టర్లుమోహన్,రెడ్డి,అయ్యస్వామి,పంచాయితీ కార్యదర్శి మహేష్, రవీందర్ గౌడ్ ,పరమేష్ స్వామి,శివప్ప, గుడిసె నరసింహులు,వడ్డేనాగన్న ఒరుగు వెంకటేష్, భాష్కర్,నగేష్,నాయకులు,కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో సరుకుల పంపిణీ

ప్రజాగుంతుక/ మహబూబాబాద్ /ఆగస్టు /22






కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ గారైన రావుల నవీన్ రెడ్డి గారాలపట్టి అయిన అపూర్వ రెడ్డి జన్మదినము సందర్భంగా మహబూబాబాద్ లోని దివ్య కృప చిల్డ్రన్స్ హెూమ్ లో అనాధ పిల్లల మధ్యన అపూర్వ రెడ్డి కేకు కట్ చేసి జన్మదినం జరుపుకున్నారు అందులో ఉన్న అనాధ పిల్లలందరికీ ఒక నెలకు సరిపడా 5000 రూపాయల విలువగల నిత్య అవసర సరుకులు వస్తువులు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్పాన్సర్ మరియు క్లబ్ సెక్రటరీ గారైన రావుల నవీన్ రెడ్డి ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ మరియు ఫాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్ కొలిపాక గోపి కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి లోకేష్ బాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్లబ్ సెక్రటరీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మా పాప జన్మదినం మీ మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది మీరు కూడా చాలా చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి చేరి తిరిగి ఈ అనాధాశ్రమం కు మీరు సహాయం చేసే స్థితికి రావాలని కొనియాడారు ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ మాట్లాడుతూ మా కేసముద్రం క్లబ్బుకు 20 కిలోమీటర్ల దూరం ఉన్న మహబూబాబాద్ అనాధాశ్రమం నకు వచ్చి క్లబ్ తరఫున సేవ చేయడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని కొనియాడారు అలాగే ఆశ్రమం నిర్వాహకులు కూడా మీలాంటివారు మా ఆశ్రమమునకు వచ్చి సహాయం చేయడము చాలా సంతోషదాయకమని అన్నారు కార్యక్రమమునకు హాజరైన వారందరికీ అపూర్వ రెడ్డి కృతజ్ఞతలు తెలిపినారు

# మంచిర్యాలలో షార్ట్ ఫిలిం పేరుతో వ్యభిచారం

మహిళతోపాటు ఆరుగురు అరెస్ట్
మంచిర్యాల సిఐ బన్సీలాల్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా గురువారం పట్టణంలో ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ షార్ట్ ఫిలిం పేరుతో అందమైన అమ్మాయిలకి సినిమాల్లో అవకాశం కల్పిస్తామని యువతకి వాట్సాప్ ల ద్వారా ఫోటోలు పంపిస్తూ వ్యభిచారం నడిపిస్తున్నారు గెస్ట్ హౌస్ అద్దకు తీసుకున్న సాతాని శంకర్ ఆరుగురు వ్యక్తులతో పాటు మహిళను అరెస్టు అయినవారిలో కొప్పర్తి నవీన్ దేవపోషమల్లు గడ్డి రమేష్ కొలిపాక రాజశేఖర్ గొల్లపల్లి శేఖర్ సాతాని శంకర్లతోపాటు మహిళను కూడా అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు సిఐ బన్సీలాల్ ఎస్సై సురేష్ తెలిపారు

# షరతులు లేకుండా భేషరతుగా రుణమాఫీ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించికాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వెంటనే రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని జగిత్యాల ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన రైతు దర్నాలో పాల్గొని,ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,ఎమ్మెల్సీ ఎల్.రమణ ,జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి ,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావుఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏక కాలంలో రుణమాఫీ అని అబద్దపు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక ఆంక్షల పేరుతో రైతులను అరిగోస పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు అరుగాలం కష్టపడిన రైతులను నట్టేట ముంచే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు డిసెంబర్ 9 నుండి రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఆగస్టు 15 వరకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు నేతల మాటల్లో ఒకలా,బడ్జెట్ లో మరోలా,వాస్తవ పరిస్థితి ఇంకోలా లెక్కలతో మభ్యపెట్టడం ప్రభుత్వ పనితీరుకు,హామీల అమలు తీరుకు నిదర్శనం అన్నారు రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చారు కానీ నిధులు మాత్రం విడుదల చెయ్యలేదన్నారు వరికి బోనస్ ఇస్తామని సన్నరకం వడ్లలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారని పూటకో మాట, రోజుకో విధానం అన్నట్లుగా ఉందని ఏద్దేవా చేశారు తొమ్మిది నెలలు అధికారం గడిచిన అరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు పంటలకు ఎస్అర్ఎస్పీ ద్వారా పంటలకు నీరు అందించే పరిస్థితి లేదని,కేసీఆర్ పై కక్ష్యతో రైతుల నోట్లో మట్టి కొట్టడం సరికాదన్నారు రైతులను ఆదుకునే ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు తెలంగాణ జాతిపిత అయినటువంటి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ఇష్టారితిన మాట్లాడడం తగదన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,రైతులు,మహిళలు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ధర్నా



ప్రజా గొంతుకు న్యూస్/
చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ అందరికీ రుణమాఫీ చేయాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ మొత్తం 39 వేల కోట్ల రూపాయలు అవుతుండగా 17వేల కోట్ల రూపాయలు మాత్రమే 40 శాతం రైతులకు మాత్రమే మాఫీ చేసి రైతులను మోసం చేస్తున్నటువంటి ప్రభుత్వాన్ని మిగతా 60 శాతం రైతులకు కూడా పరిహారములు లేకుండా అమలు చేసి రైతుల రుణం తీర్చుకోవాలి లేదంటే బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రతి కార్యకర్త రైతుల పక్షాన పోరాడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే విధంగా ఉద్యమాన్ని ధర్నాలతో ఉధృతం చేస్తామని తమ ద్వారా తెలియజేస్తూ తక్షణమే రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని రైతు అందరి తరపున బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ఢిల్లీ మాధవరెడ్డి తాడూరు పరమేష్ మల్లేష్ గౌడ్ సుర్వీ యాదయ్య గౌడ్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుడు తోర్పునూరు బాలరాజ్ గౌడ్ దోనురు జంగారెడ్డి సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ బాలరాజ్

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన రామగుండం సీపీ శ్రీనివాసులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 23





మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజీ) కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం టి ఓ సంపత్, తదితరులు పాల్గొన్నారు

# ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక





వనపర్తి జిల్లాఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచి గంగ్వార్ తో కలిసి జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టి.జి. బిపాస్ ద్వారా డి.టి.సి.పి. లేఅవుట్ లతో పాటు జిల్లాలో 2014 నుండి అక్రమ లే అవుట్ లు, ప్లాట్ల ఎల్.ఆర్. ఎస్ కొరకు వచ్చిన దరఖాస్తులు వాటిని క్రమబద్ధీకరించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు.అక్రమ లే అవుట్ లు, ప్లాట్ల ఎల్.ఆర్.ఎస్ కొరకు మొత్తం వచ్చిన దరఖాస్తులను చిన్న చిన్న క్లస్టర్ లు గా విభజించుకుని ఎల్.టి.పి.సి లు, డెవలపర్ లు, బిల్డర్లతో సమావేశంనిర్వహించాలన్నారు. ఎల్ ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్లు, ప్లాట్లు ఎక్కడెక్కడ ఉన్నయో మ్యాపింగ్ చేసుకొని రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ సిబ్బందితో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. లేఅవుట్ పక్క పట్టా భూమిలో చేశారా లేదా, రోడ్డు, విద్యుత్, ఈసి వంటివి పక్కగా ఉన్నాయా లేవా పరిశీలించాలన్నారు.శిఖం భూమి, ప్రభుత్వ భూమి, గ్రామ కంఠం, హై టెన్షన్. వైర్లు, ఇరిగేషన్ కాలువ పక్కన, భూసేకరణ చేసిన భూమి వంటివి ఉంటేతిరస్కరించాలని లేని పక్షంలో క్రమబద్ధీకరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజే ఎల్.టి.పి.సి లతో సమావేశం ఏర్పాటు చేసుకొని మ్యాప్ లు తీసుకొని సంబంధిత లే అవుట్ లేదా ప్లాటు యజమానికి ఫోన్ చేసి మాట్లాడి క్రమబద్ధీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల్లో కలిపి దాదాపు 45 వేల ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని క్రమబద్ధీకరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.వారంలో కనీసం 100 పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి మున్సిపాలిటీలో వారానికి 200 పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ధారించారు. విలీన గ్రామాల్లో ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు డి.టి.సి.పి లే అవుట్ గురించి వివరిస్తూ డ్రాఫ్ట్ లే అవుట్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు వచ్చిన 30 రోజుల్లో తుది లే ఔట్ ఆమోదించాలని ఇందుకు టెక్నికల్ ఆఫీసర్, సైట్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లు తమ లాగిన్ లో వచ్చిన వాటిని పరిశీలించి జిల్లా కమిటీకి పంపించాలని సూచించారు. ఆర్డీవో, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమ నివేదికలను సకాలంలో ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ డి . ఈ సీతారామ స్వామి, మున్సిపల్ కమిషనర్లు, టి.పి. ఒ లు, డి.టి.లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని నాటిన మొక్కను కుటుంబ సభ్యులతో సమానంగా భావించి వాటిని పెంచాలని దుమ్ముగూడెం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కె. పి. డి. వరరాజు స్థానిక పంచాయతీ సెక్రెటరీ కిరణ్ పిలుపునిచ్చారు. వారి ఆధ్వర్యంలో గురువారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారు వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాంట్ వన్ ట్రీ ఫర్ మదర్ తల్లి కోసం ఒక మొక్క నాటండి అనే ఉద్దేశంతో మొక్కలు నాటడం, మొక్కలపై ప్రేమను పెంచుకునేలా చేస్తుందని నాటిన ప్రతి మొక్కను మన ఇంటి సభ్యుల భావనతో పెరిగేలా చేయాలని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ మొక్కను నాటి, వాటి పెరుగుదల, సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చండూరులో ధర్నా చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

కే టి అర్ పిలుపు మేరకు నిబంధనలు లేకుండా రైతు లందరికీ పూర్తి రుణమాఫీ చేయాలని చండూర్ మండలంలో ధర్నా నిర్వహించిన మన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధాలు హామీ ఇచ్చి అధికారంలో వచ్చింది రైతులను అన్ని వర్గాలను మోసం చేస్తూ కాలయాపన వెల్లడిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు.

# మలేరియా డెంగ్యూ జ్వరాలతో ప్రజల మరణాలు

గ్రామాలలో శానిటైజింగ్ చేయకపోవడంతో విపరీతమైన దోమలు, పెరిగిపోయిన చెత్త ఫండ్స్ లేక విలవిలాడుతున్న గ్రామపంచాయతీలు
ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ప్రతి గ్రామంలో మరియు అనేక ప్రాంతాల్లో ప్రజలు డెంగ్యూ మలేరియా జ్వరాలతో అనేక రోగాలతో ప్రస్తుతం ఈ వర్షాకాలం సీజన్లో ఎక్కువ ప్రజలు డెంగ్యూ మలేరియా జ్వరాలతో మరణిస్తున్నారు గ్రామాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పరిసర ప్రాంతాలు శుభ్రం లేక చెత్త పేరుకుపోయి ఉండటం వల్ల నిల్వ ఉన్న నీరు తద్వారా దోమలు ఎక్కువ అవటం జరుగుతుంది శానిటైజింగ్ లేక మరియు ఫాగింగ్ చేయక దోమలు విపరీతమై కలుషితమైన నీరుతో ప్రజలు డెంగ్యూ మలేరియా జ్వరాలతో మరణిస్తున్నారు గ్రామపంచాయతీలో అక్కడక్కడ చిన్నచిన్న పనులు చేసి చెప్పుకుంటున్నారు కానీ పూర్తిస్థాయిలో పనులు జరగటం లేదు తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం స్పందించి వారానికి ఒక్కసారైనా శానిటైజింగ్ ఫాగింగ్ చేయాలని నిల్వ ఉన్న నీరు లేకుండా చెత్త లేకుండా చేసినట్లయితే ప్రజలకు డెంగ్యూ మలేరియా జ్వరాలను రాకుండా చేయవచ్చు అని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు సత్తుపల్లి ఇన్చార్జి ఎస్ డి ఎల్ రాంబాబు తెలియజేశారు

# రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన మంచిర్యాల బ్లూ కోర్టు టీం






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల
పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో వాటర్ ట్యాంక్ ఏరియా హరిదాస్ సాయికృష్ణ, వ,, 29 సం,, అను వ్యక్తి ఏసీసీ ఏరియా సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యయత్నం చేసుకొనుటకు పడుకోనివున్నాడు మంచిర్యాల బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ సత్యనారాయణ రాజకుమార్ లకు డయల్ 100 కాల్ రాగా వెంటనే స్పందించిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని సకాలంలో కాపాడి, పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా ఇన్స్పెక్టర్ ఆత్మహత్య ప్రయత్నానికి యత్నించిన వ్యక్తికి అతని కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి అతనిని ప్రభుత్వ ఆసుపత్రి నందు డీ-అడిక్షన్ సెంటర్ కు పంపినారు సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ లను అభినందించి వారికీ బన్సీలాల్ సబ్ ఇన్స్పెక్టర్ రివార్డ్ అందజేసినారు

# ఘనంగా రాచకొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో లయన్స్ క్లబ్ రీజినల్ సెక్రెటరీ, పబ్లిక్ క్లబ్ ఇసీ మెంబర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ, రాచకొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం ఫ్రూట్ కట్ చేసి పలు ఆర్యవైశ్య సంఘ నాయకులు, ప్రముఖులు, ఘనంగా నిర్వహించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, గుండా ఉపేందర్, తల్లాడ సోమయ్య, చల్లా లక్ష్మీకాంత్,మీలా వంశీ, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తెరటపల్లి సతీష్, మహంకాళి సోమయ్య, శ్రీరంగం రాము, బిక్కుమల్ల కృష్ణ, ఓరుగంటి రామ్మూర్తి, బిక్కుమల్ల నాగేశ్వరరావు, యామా సంతోష్, బెజగం ఫణి, తప్సీ అనిల్, తదితరులు పాల్గొన్నారు



# 'రైతు రుణ మాఫీ చూసి బీఆర్ఎస్ నేతల మతి భ్రమించింది'

టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- రైతులకు రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చూసి బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారం ఇలాగే కొనసాగితే... రేపు వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి అయితే ఉండదన్నారు. ఆ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి గుండు సున్నా ఫలితాలే వస్తాయని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి జోస్యం చెప్పారు.ఎగనామం పెట్టిన నాటి కేసీఆర్ ప్రభుత్వం..గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పావలా చొప్పున నాలుగు సార్లు రైతు రుణ మాఫీ చేసి.. రూ. 8500 కోట్ల మేర రైతులకు ఎగనామం పెట్టారని ఈ సందర్భంగా టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులను బీఆర్ఎస్ నేతలు ఏ మాత్రం పట్టించుకో లేదన్నారు. అంతేకాదు.. రైతుల పేరుతో రాజకీయానికి సైతం తెర తీశారంటూ ఆ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం మిత్తి కడుతుందని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో రైతుల కోసం 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ చేశారని వివరించారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేసినందుకే ప్రజలు.. ఇంటికి పరిమితం చేసిన విషయాన్ని మరవ వద్దంటూ బీఆర్ఎస్ నేతలకు టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి హితవు పలికారు.సెంటిమెంట్‌తోనే వరుసగా రెండు సార్లు అధికారం..తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌తోనే వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించారని.. అందుకే ఆ పార్టీ నేతలను ఇంటికే పరిమితం చేశారని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి వివరించారు.



# అంతిమ యాత్రలో పాల్గొన్న మల్లారెడ్డి

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం

మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన చిలుపురం చెంద్రయ్య అనారోగ్యం తో మరణించగా లింగాలఘణపురం దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి గురువారం అంతిమ యాత్ర లో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఆర్థిక సహాయంగా 3000 రూపాయలు అందించి కుటుంబానికి భరోసా ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాకీర్త మల్లయ్య, తాజా మాజీ సర్పంచ్ ఐల మల్లేశం ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మబ్బు కుమార్,మాజీ ఉప సర్పంచ్ బర్ల గణేష్,సవీళ్ళ సోమయ్య,జోగు నర్సింహులు , రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను రుణ విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

సాంకేతిక లోపాలను పట్టుకుని విమర్శించడం సిగ్గుచేటు
రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది కాంగ్రెస్ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్
ప్రజాగొంతుక,చౌడాపూర్:




మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ గురువారం రోజున ఓ సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ నిధులను విడుదల చేసి లక్షలాది మంది రైతులకు మాఫీ చేసింది. రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది.ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనీ.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని,రెండు లక్షల రుణ భారం తీరి,నిజమైన స్వేచ్ఛను పొందారని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు అశోక్ కుమార్ పేర్కొన్నారు. రుణవిముక్తి పొందిన లక్షల మంది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకుల కళ్ళు మండుతున్నాయని అశోక్ కుమార్ విమర్శించారు.సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీకానీ కొద్ది మంది రైతుల విషయంలో వాస్తవాలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతుండడం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కడుపు మంటగా ఉందని అన్నారు. అయితే రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చుతున్నారని రోడ్లపైకి వచ్చి ధర్నా చేసేందుకు కుట్ర చేస్తున్నారని,బీఆర్ఎస్ నాయకులు సిగ్గు పడాలి అని విమర్శించారు.గత పదేళ్లు రైతులకు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేసి ఇప్పుడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు వేస్తుంటే రాజకీయంగా జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను నిలువునా ముంచారని పేర్కొన్నారు.లక్షలాది మంది రైతులకు వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కింద రాష్ట్రంలో వారి ఖాతాల్లో జమ చేస్తే బీఆర్ఎస్ కు కన్ను కుడుతుందని అన్నారు. అసలు ఏ మొహం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు ధర్నాకు సిద్ధమవుతున్నారో రైతాంగానికి చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక కళ్ళు మండుతున్న బీఆర్ఎస్ పార్టీ వైనాన్ని ప్రజలు చూస్తున్నారని తప్పకుండా రైతులే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్,సాయి ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాము,యువ నాయకులు వినయ్,మణికంఠ, వాల్యు నాయక్,బుచ్చయ్య,లాలు రైతులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణ రాష్ట్ర రైతులకు 2 లక్షల రుణమాఫీ చెయ్యాలి

వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలో రైతులతో,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అనంతరం రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చెయ్యాలని వనపర్తి ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రులు రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ ఇంకా పూర్తికాలేదని పొంగులేటి అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో రూ.12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు. భట్టి విక్రమార్క ఓ సారి 31వేల కోట్లు అని, బ్యాంకర్ల సమావేశంలో 7,500కోట్లని చెప్పాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల చెప్పారని, ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారని, తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యిందని, అంటే ఇప్పటివరకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చెయ్యాలని,రుణమాఫీ తో పాటు6 గ్యారెంటీలు, ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అయ్యేవరకు రైతులు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు...

# నిర్దేశించిన గడువు వరకు సి.సి రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక





వనపర్తి జిల్లా నిర్దేశించిన గడువు వరకు సి.సి రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు గురువారం సాయంత్రం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి మున్సిపాలిటీలోని 22వ వార్డు, సాయికృష్ణ కాలని నుండి తాళ్ళ చెరువు గుండ వేసిన సి సి రోడ్లు, తాళ్ళ చెరువు పచ్చదనం అభివృద్ధి కొరకు రూ. 104 లక్షల వ్యయంతో పనులు చేపట్టగా ఫైనల్ బిల్లు నిమిత్తం కలక్టర్ స్వయంగా పరిశీలించారు. ల్ అదేవిధంగా టీచర్ చంద్రయ్య ఇంటి నుండి ఉమర్ కట్టెల మిషన్, జమ్మి చెట్టు వరకు వేసిన సి.సి డ్రైన్ రూ. 29 లక్షల పనులను కలక్టర్ పరిశీలించారు. రోడ్డు నాణ్యత, వేసిన విస్తీర్ణం చదరపు మీటర్లు సరిగ్గా ఉన్నాయా లేవా అని వాస్తవికంగా ఉన్న వాటికి యం.బి రికార్డు తో సరిచూశారు. తాళ్ళ చెరువు కట్ట ఇరువైపులా కొన్ని చెట్లు చనిపోయాయని, పోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని కాంట్రాక్టర్ ను సూచించారు. 2025 వరకు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్ ను పరిశీలించిన జిల్లా కలక్టర్ ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధికరణలో భాగంగా మారేమ్మకుంట వద్ద సర్వే నెంబర్ 41లో మారుతి నగర్ లే అవుట్ ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ద్వారా లే ఔట్ ప్లాన్, రోడ్లు నిబంధనలకు విరుద్ధంగా ఏమున్నాయి అనేవి పరిశీలించారు. లే అవుట్ లోని 33 ఫీట్లు, 40 ఫీట్ల రోడ్డు వెంటనే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని యజమానిని ఆదేశించారు. ఇప్పటి వరకు అమ్మిన ప్లాట్లు, ఇంకా మిగిలిన ప్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ క్రమబద్ధికరించే వరకు మిగిలిన ప్లాట్లు అమ్మవద్దని ఆదేశించారు. లేవట్లు మబద్ధీకరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ప్రారంభించాలని టి.పి ఓ ను ఆదేశించారు. నల్ల చెరువును పరిశీలించిన కలక్టర్ వచ్చే వినాయక నిమజ్జనానికి నల్ల చెరువు దగ్గర ఉన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సౌకర్యాలను కలక్టర్ పరిశీలించారు. మరోమారు వచ్చి చేపట్టాల్సిన పనులపై చర్చిద్దామని అప్పటి వరకు చెరువులో ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డి. టి మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సహాయ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు..కార్యక్రమం




చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్

ప్రజాగొంతుక,చౌడాపూర్:గురువారం రోజున చౌడపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ప్రతి ఒకరు అమ్మ పేరు మీద ఒక చెట్టు నాట్టాలి అనే కార్యక్రమానికి స్థానిక మాజీ గ్రామ సర్పంచ్ శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాట్టాలి అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గౌరమ్మ,పార్వతమ్మ,రాములమ్మ గ్రామ పెద్దలు చంద్రశేఖర్ చెన్నయ్య,రాములు,సుధాకర్, బాలరాజు,చెన్నయ్య,నారాయణ, శ్రీను,నర్సిములు మహిళలు గ్రామ స్తులు పాల్గొన్నారు

# ఇన్వెస్టగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి

త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్ బి డబ్ల్యు ఎస్ఎగ్జిక్యూట్ చేయాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్.,
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 23






రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో కేసులు, గ్రేవ్ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పి ఓ సి ఎస్ ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, సిసిసి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్ బి డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు

పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో పాన్ షాప్స్, కిరాణం షాప్స్, స్కూల్స్, కాలేజీ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు , బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ లు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ములుగు మెడికల్ కాలేజీలో గ్రీవెన్స్ ఏర్పర్చి అభ్యంతరాలు తీసుకొని, వారికి పరిష్కరించకుండానే గాలికి వదిలేసిన అధికారులు.

దీనిపై సమగ్ర విచారణ జరిపి, అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని అభ్యర్థుల డిమాండ్.




ములుగు జిల్లా ప్రతినిధి: ఆగస్టు 22 (ప్రజా గొంతుక న్యూస్): ములుగు మెడికల్ కాలేజీలో నూతనంగా ఏర్పడిన పోస్టుల విషయాల గురించి వివిధ దిన పత్రికలో వచ్చిన వార్తలకు స్పందించి ఒక గ్రీవెన్స్ ఏర్పరిచి అభ్యంతరాలు అడిగిన అభ్యర్థులను, వారి యొక్క అభ్యర్థులను నెరవేర్చకుండానే 32 పోస్టులకు గాను అభ్యర్థులను శనివారం రోజున కలెక్టర్ ఆఫీస్ లో వెరిఫికేషన్ ఉందని కొందరికి కాల్ చేస్తున్నారని తెలియ వచ్చింది, దీనిపై సర్వత్ర ఆందోళన మిగిలిన అభ్యర్థులు ఇలా ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. వాస్తవంగా మెరిట్ తో తీసిన పోస్టులు అయితే వారే 32 మందిని సెలెక్ట్ చేశారు కదా!.. మళ్లీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఏంటని అంటే, అప్పుడు ఏమి చూడకుండానే ఎంపిక చేశారా? అనే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఏ అర్హతలు లేనీ వారికి పోస్టులు కట్టబెట్టారని అభియోగం ఉన్నప్పటికీ, మళ్లీ వాళ్ళ వైఖరి మారడం లేదు?నిజానికి సెలక్షన్ కమిటీ వారు ఉంటారని చెప్పినప్పటికీ, గ్రీవెన్స్ లో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ లేరు, కొందరు మాత్రమే ఉండి తూతూ.. మంత్రంగా అభ్యర్థుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. వారికి ఎలాంటి జవాబు చెప్పకుండానే వీళ్లను సర్టిఫికెట్ వెరిఫికేషన్ పిలవడంపై అసలు కారణమేంటనీ అభ్యర్థులు వాపోతున్నారు.ఒక అటెండర్ పోస్టులకు టెన్త్ అర్హతతోనే మెరిట్ ఆధారంగానే అన్నారు గానీ, ఎలాంటి అవకతవకలు జరగవు వారి యొక్క వయసు ఇయ్యారా! ఫాస్టింగ్ మెరిట్ ఆధారంగానే ఎంపిక చేస్తామన్నారు. అలాంటిది ఇక్కడ పాటించలేదు? రోస్టర్ కూడా పాటించలేదని, వివిధ పత్రికలలో కథనాలు వచ్చాయి. దానికి సరైన ఆధారం ఇంతవరకు సెలక్షన్ కమిటీ వారు చూపించలేదు?డీఈఓ లకు అప్లికేషన్లు ఇచ్చిన విధంగా అప్లై చేసిన విధానాన్ని బట్టి, ఈ పది పోస్టులకు మాత్రమే కొందరికి ఎగ్జామ్ కాంట్రాక్టు చేసి, మిగతా వారికి ఎగ్జామ్ పెట్టలేదు? ఎగ్జామ్ పెట్టి ఫైనల్ చేసిన తర్వాత మళ్లీ వెరిఫికేషన్ ఏంటి అని ఆందోళన చెందుతున్నారు.ఇక డిసెక్షన్ హాల్లో నాలుగు పోస్టుల గాను, కొన్ని అప్లికేషన్లు రాగా వారిచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అనటమిలో అనుభవం ఉండాలి లేదా ఏదైనా ప్రభుత్వ సెక్టార్లో పనిచేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు కానీ, ఈ నిబంధనలు తుంగలోకి వారి ఇష్టమొచ్చిన వారికి ఫైనల్ లిస్టు తయారు చేసినారు. మళ్లీ ఇప్పుడు వెరిఫికేషన్ అంటున్నారు.థియేటర్ అసిస్టెంట్ పోస్టుల గాను అదొక పారామెడికల్ కోర్స్ కనీసం రెండు సంవత్సరాల అర్హత కలిగి ఉండి అసిస్టెంట్ కోర్సు పూర్తి చేసి ఉండాలి, ఇది స్కిల్ పోస్ట్ కానీ, అను స్కిల్ వాళ్లకే ఈ పోస్ట్ ను కట్టబెట్టి చేతులు దులుపుకున్నారు? మరి వారు ఎంపిక చేసిన వారే కదా!.. మళ్లీ వీళ్ళ వెరిఫికేషన్ ఏంటీ? ఏ వెరిఫికేషన్ లేకుండానే ఇచ్చారా పోస్టులు అని, అభ్యర్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి ఈ దద్దంగమంతా చూస్తే ఈ తతంగమంతా అందరికీ తెలిసిన విధంగానే ఏదో జరిగిందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా మెడికల్ కాలేజీలో ఏర్పడిన పోస్టులు అందరూ అనుకున్నట్టుగానే కావాలనే కొందరు రాజకీయ నాయకులు ఇది నడిపిస్తున్నారని బైరుగతంగానే కొన్ని దినపత్రికలో వచ్చినప్పటికీ, ఎలాంటి సమాధానాలు కూడా ఇప్పటివరకు సెలక్షన్ కమిటీ వారు నిర్ధారించలేదు. ఆసుపత్రిలో పనిచేసే కొందరు ఉద్యోగులు తమకు అనాటమిలో అనుభవం లేకున్నప్పటికీ అనటానికి సంబంధించిన మార్చూరులో మేము పనిచేస్తున్నామని సూపర్డెంట్ గారికి కలెక్టర్ గారికి విన్నవించుకున్నప్పటికీ వారికి ఇలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు తీయడం అసిస్టెంట్ పోస్టులో కూడా కొన్ని సంవత్సరాల నుండి అనుభవం ఉన్న వాళ్లకు ఇవ్వకుండా వాళ్ళ ఇష్టం వచ్చిన వాటికి ఏ అర్హతలు లేని వాళ్లకు పోస్టులు కట్టబెట్టి చేతులు దండుకున్నారని అభియోగాలు వివిధ దినపత్రికల్లో వచ్చాయి అయినా వాటిని చేయలేదు కావున ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని ఒకవేళ సర్టిఫికెట్ లో తప్పులు గనుక తేలుతే వారికి కఠినంగా శిక్ష పడాలని హాస్పిటల్ లో అనుభవం ఉన్న వారికి పోస్టులు కట్టబెట్టాలని మరియు మిగతా పోస్టులలో అర్హులు ఉన్న వారిని ఎంపిక చేయాలని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు అభిప్రాయ పడుతున్నారని తెలియ వచ్చింది.



రిటైర్డ్ ఎస్ఐ విద్య మారి ఎల్లయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల ఎల్లయ్య, గుర్రపు బాలరాజు ,ఢిడిగా రమేష్ ,దేవరకొండ రమేష్, కుర్రకుల రవి, అవధూత శ్రీను, హరికృష్ణ, ఉపేందర్ హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారు::మాజీ జడ్పీ చైర్మన్ బడే.నాగజ్యోతి

బేషరతుగా అర్హులైన రైతులందరికీ రెండు లక్షలు రుణమాఫీ చేయాలి.




ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజా గొంతుక న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బాడే నాగజ్యోతి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపుమేరకు ఆమె ములుగు జిల్లా కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ములుగు జిల్లా కేంద్రంలో ని జాతీయ రహదారిపై పార్టీ శ్రేనులు, రైతులతో కలిసి బైఠాయించి రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించి అక్కడినుండి జాతీయ రహదారి పై ర్యాలీగా వెళ్లి ములుగు జిల్లా కలెక్టర్ కు రైతు రుణమాఫీపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రైతుల రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 లోగా పూర్తి చేస్తానని చేతకాని హామీ ఇచ్చి గద్దె నెక్కారని ఆమె ఆరోపించారు. ఇప్పటివరకు కనీసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులలో 45 % మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పూర్తి రుణమాఫీ చేస్తే అది రైతులకు అందరికీ చేసినట్టు అవుతుందా అని ఆమె ప్రశ్నించారు. రైతుకు రుణం ఇచ్చే రోజున లేని నిబంధనలు రుణం మాఫీ చేసేటప్పుడు ఎందుకు అడ్డుస్తున్నాయన్నారు. ఉద్దేశ పూర్వకంగానే నిబంధనల పేరుతో రైతుల రుమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆమె దుయ్య పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురిగాక తప్పదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు సరైన గుణపాఠం ప్రభుత్వానికి చెప్తారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 లక్షల మంది రైతులలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్,కంద కట్ల సారయ్య, భూక్య.జంపయ్య, పోరిక విజయరాం నాయక్, దాసరి రమేష్ ,ఆరేందుల కుమార్,మాచర్ల ప్రభాకర్,జనారపు శ్రీను,గడ్డమీద భాస్కర్, గండి కుమార్,ఆకు తోట చెంద్ర మౌళి, ముడతనపెల్లి మోహన్,ఆదిరెడ్డి,కవ్వంపెల్లి బాబు,రాజా హుస్సేన్,అమర్ సింగ్, మోర రాజన్న,అంకుస్, అ%శీ%కుస్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు,క్రియాశీల కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల వివాహాలకు కానుకలు అందించిన కోడూరి శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక

బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో మల్లా ఐలమ్మ ఐలయ్య కూతురు భార్గవి మరియు ఇతికాల సత్తెమ్మ బాల మల్లయ్య కూతురు దివ్య వివాహాలకు హాజరై కోడూరు శివకుమార్ గౌడ్ వధూవరులను ఆశీర్వదించారు. ఇద్దరు ఆడబిడ్డ ల వివాహాలకు 5000ఐదు వేల రూపాయలు కానుకగా అందించారు . పేదింటి పెళ్లిళ్లకు పెద్దన్నలా ఆదుకుంటున్న శివకుమార్ గౌడ్ ని గ్రామస్తులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధిరాములు ,అంబాల క్రాంతికుమార్ ,మల్ల ఆశయ్య ,కర్రే చంద్రయ్య ,మల్ల కిష్టయ్య ,పట్నం రాజయ్య ,ముత్యాల బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు



# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి





## చౌరస్తాలో బిఆర్ఎస్నాయకుల నిరసనలు...

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. చౌరస్తా వద్ద ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫి చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సచివాలయం ఆవరణలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేసిన స్థలంలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఖండిస్తున్నామని అన్నారు అదే స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో జరగబోతున్న ధర్నాకు పాల్గొనే ముందు బచ్చన్నపేట చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, బాల్ రెడ్డి, అజాం ,మధు ప్రసాద్, కొండి వెంకటరెడ్డి, శివకుమార్ గౌడ్, వేణు, గంధ మల్ల నరేందర్, బొమ్మెన ఆంజనేయులు, యాకం రెడ్డి, మహేందర్ రెడ్డి, కిష్టయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

ఆర్థిక సహాయం

అందించిన భవన నిర్మాణ

కార్మిక సంఘం

ప్రజా గొంతుక

బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఎద్దుగూడెం లో భవన నిర్మాణ కార్మికుడు చెక్క సిద్ధిరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలకు భవన నిర్మాణ కార్మిక సంఘం తరపునఆర్థిక సాయం గా 12000 రూపాయలు అందించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెప్యాలా మధు , రాష్ట్ర మాజీ కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఎద్దు హరీష్ , ప్రభాకర్ ,కుకుడాల పుల్లయ్య, టౌన్ కోశాధికారి కుకుడాల పాండురంగం, మాజీ అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా పోచమ్మ బోనాలు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలోవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున పోచమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్ళు, శివశక్తుల నాట్యాలతో, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలను అందరినీ చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ సందర్భంగావిశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కోడూరి వెంకట చారి,విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, సిద్దోజు నరసింహ చారి, మహంకాళి శ్రీను , కోడూరి బ్రహ్మచారి , కోడూరి చంద్రమౌళి, కోడూరి నరసింహ చారి, కోడూరి వెంకటేశ్వర్లు, మహంకాళి బ్రహ్మచారి, కోడూరి కార్తీక్, వేములవాడ బాలరాజు, మేడోజు అరుణ్ కుమార్, సిద్దోజు సాయిరాం, వేములవాడ ప్రవీణ్, ఎర్రోజు కృష్ణమోహన్, కోడూరి కృష్ణ, మహంకాళి బాలచారి, మహిళలు కోడూరి మమత ,కోడూరి లావణ్య , కోడూరి రామలక్ష్మి, కోడూరి లావణ్య, మహంకాళి రేణుక, సిద్దోజు నిర్మల, మహంకాళి అనిత, కోడూరి లక్ష్మి, కోడూరి మంజుల, మేడోజు పద్మ, మహంకాళి లక్ష్మి, కోడూరి రజిత, వేములవాడ తిరుమల, కోడూరి కాంచన, కోడూరి సోనీ తదితరులు పాల్గొన్నారు







## నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు..కార్యక్రమం

### చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్

ప్రజాగొంతుక,చౌడాపూర్:గురువారం రోజున చౌడపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ప్రతి ఒకరు అమ్మ పేరు మీద ఒక చెట్టు నాట్టాలి అనే కార్యక్రమానికి స్థానిక మాజీ గ్రామ సర్పంచ్ శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాట్టాలి అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గౌరమ్మ,పార్వతమ్మ,రాములమ్మ గ్రామ పెద్దలు చంద్రశేఖర్ చెన్నయ్య,రాములు,సుధాకర్, బాలరాజు,చెన్నయ్య,నారాయణ, శ్రీను,నర్సిములు మహిళలు గ్రామ స్తులు పాల్గొన్నారు




## బంగ్లాదేశ్ లో భారతీయులపైన దాడులు హేమమైన చర్య

**చౌడాపూర్ మండల హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు**





ప్రజాగొంతుక,చౌడాపూర్: బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులకు నిరసనగా సేవ్ బంగ్లాదేశ్ హిందువులు అనే నినాదం తో చౌడాపూర్ మండల కేంద్రంలో హిందూ ఐక్య వేదిక నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛంద బంద్ ప్రకటించి గురువారం రోజున మండల కేంద్రంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల పరిధి లోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన హిందువులు చౌడాపూర్ మండల కేంద్రంలోనీ రామాలయం దేవాలయం దగ్గరి నుంచి ప్రారంబమై పలు విధులలో ర్యాలీ కొనసాగిస్తూ అంబేత్కర్ చౌరస్తా వరకు చేరుకుని రోడ్డు పైన బైఠాహించారు.ఈ సందర్భంగా పలువురు హిందూ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మైనారిటీలు హిందువులపైన మత మోద్యంతో దాడులు చేయడం హేమైన చర్య అని అన్నారు.బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు పాల్పడుతున్న అల్లరి ముక్కలను అణచివేయాలని అన్నారు. అమాయక హిందూ ప్రజలపైన చేస్తున్న దాడులను హిందూ ఐక్య వేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు,వ్యాపారస్తులు పాల్గొన్నారు.